# నేరస్తుడు

## జిలానీ బానో కథ

***చత్వారం కళ్ల జోడు నెంబరు మారిందా? లేక ప్రపంచమే మారిపోయిందా?***

***నిస్సార్ మాటిమాటికీ కళ్లార్పుతున్నాడు. ప్రతి వస్తువూ పెట్టిన చోటు ఉండకుండా దూరదూరంగా జరిగిపోతున్నట్టు అనిపిస్తోంది.***

కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి. తెలిసినవారి ముఖం కూడా గుర్తుపట్టలేనంత చిమ్మచీకటి. ఈ నిశీధిలో ఎప్పుడైనా కళ్లు తెరిచి చూస్తే, ఎక్కడో దూరాన కొంతమంది గట్టిగా అరుస్తున్నట్టూ, బిగ్గరగా ఏడుస్తున్నట్టూ అనిపిస్తుంది.



ఉర్దూ మూలం: జిలానీబానో

దాడి చేయడానికి ఎవరైనా వస్తున్నారా ఏంటి? ఇదేమి శబ్దం?

అదమరిచి నిద్రపోతున్న నిస్సార్ అదిరిపడి తటాలున లేచి కూర్చున్నాడు.

"నాకే మాటలూ వినిపించడం లేదు. మీరంతా ఎందుకంతగా భయపడుతున్నారు"?

ఆమీనా భయపడుతోంది.

"నాక్కూడా భయంగానే ఉంది. తలుపు వేసే ఉంది కదా? కిటికీలు కూడా మూసివేసి ఉంచా"

ఆమె కంగారుతో లేచి కూర్చుంది. రోడ్డు మీద ఏం గొడవ జరుగుతోందో తెలుసుకునేందుకు కిటికీ తలుపు తెరిచి చూసింది. ఒక పోలీసు పెద్దగా లాఠీ ఊపుతూ లోపలకు వచ్చాడు.

"దాడిచేసిందెవరు? చెప్పండి" అంటూ పోలీసు అరవడం మొదలుపెట్టాడు.

"చంపడానికి వచ్చిందెవరో నీకు కూడా తెలుసు".

కాని ఈ విషయం అతను పోలీసు ఇన్స్పెక్టర్‌కు చెప్పలేదు. ఈరోజుల్లో ఇలాంటి విషయం చెప్పాలంటేనే ఎంతో భయం వేస్తుంది. అతనెవరో, ఏమిటో? అతన్ని చూస్తే అందరూ భయపడిపోతున్నారు. మరొకరితో కలిసి పారిపోదామని అనుకుంటున్నారు. కొత్త మనిషి దగ్గరకు వస్తే చాలు, గుండె దడదడలాడుతోంది. అతను నన్ను పరిశీలనగా ఎందుకు చూసినట్టు? ఆ యువకుడు తన దగ్గర ఉన్న బ్యాగులో దాచిపెట్టిన వస్తువు ఏమిటో? ఆ కారు ముందుకు వెళ్లి ఎందుకు ఆగిందో?

కాలనీలో మతఘర్షణలు జరుగుతుండగా వెంకటేష్ నుంచి ఫోను వచ్చింది.

"నిస్సార్, ఎలా ఉన్నావు? కాలనీలో అంతా బాగానే ఉంది కదా? అసలు నువ్వు ఇంట్లో ఉన్నావో లేవో తెలుసుకునేందుకే ఫోను చేశానంతే."

ఇంత రాత్రి వేళ వెంకటేష్ ఎందుకు ఫోను చేసినట్టు? నేను ఇంట్లో ఉన్నానో లేనో అని అతను ఎందుకు అడుగుతున్నాడు? టీవీలో మతకలహాల గురించి ఎన్నెన్ని వార్తలు వచ్చాయో. ప్రజలంతా వీటిని ఎంతో అయిష్టంగా చూస్తున్నారు. ఎక్కడ మత కలహాలు జరిగినా, ఎవరు దాడులకు పాల్పడినా పగతో రగిలే ఆయుధం తనను వెంబడిస్తున్నట్టుగా నిస్సార్‌కు అనిపిస్తుంటుంది. నేరస్తుడి చెక్కల బోనును ఊహించుకొని అందులో నిలబడి నిస్సార్ ఎప్పుడూ తనను తాను చూసుకుంటూ ఉంటాడు.

ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టే ముందే అతను ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాడు. జరగకూడనిది జరగవచ్చేమోనని అనుమానిస్తాడు. ఈరోజుల్లో ఎప్పుడేమవుతుందో తెలియదు. ఏదైనా జరగవచ్చు. ఆఫీసులో బాంబు పేలవచ్చు. తను హత్యకు గురికావచ్చు. గూండాలు వచ్చి మరియమ్మను కిడ్నాప్ చేయచ్చు.

"నాన్నా. మనింట్లోకి గూండాలు చొరబడితే నేను పైనుంచి కిందకు దూకి



### అనువాదం: పి.వి.ఎస్.మూర్తి

చచ్చిపోతాను"

ఒకరోజు మరియమ్మ నోటి నుంచి వచ్చిన ఈమాటలు అతనికి ఎంతో హాయిని కలిగించాయి!

"ఆమీనా విను, అల్మారా కింద అరలో ఇన్సూరెన్సు పత్రాలు ఉన్నాయి. సాదిక్ మనకు ఇంకా ఇరవై వేల రూపాయలు బకాయి ఉన్నాడు. నా దృష్టిలో మరియమ్మకు అహసాన్ చాలా మంచి జోడీ." అని నిస్సార్ చెప్పుకుంటూ పోతున్నాడు.

అతని వీలునామా విషయాల మాట అటుంచి ఆమీనాకు మరో కొత్త భయం పట్టుకుంది.

"ఇంట్లో ఆటా నిండుకుంది. రాత్రయితే మళ్లీ కర్ఫ్యూ పెడతారు."

నిస్సార్ లేకపోయినా ఆమీనా బతకగలదు కాని ఆటా లేకుంటే బండి నడవదు కదా.

******

లాబొరెటరీలో అశ్వని పలుమార్లు ఒకటే మాట చెపుతున్నాడు.

"ఎక్కడా వాతావరణం ఏమీ బాగా లేదు."

"నేను ఎంతమాత్రం ఒప్పుకోను" నిస్సార్ నిక్కచ్చిగా చెప్పాడు.

"నువ్వూనేనూ మారనంత కాలం ఈ పరిస్థితి ఎందుకు దిగజారిపోతుంది"

"స్నేహితుడే మిత్రుడ్ని చంపడమన్నది నేనింత వరకు ఎరగను."

"ఇప్పుడు నన్ను పరిశీలనగా చూస్తున్నావుగా" అశ్వని నవ్వుతున్నాడు. అతను లాబొరెటరీలో విషపూరితమైన మందుల మిశ్రమం చేస్తుంటాడు. ఇప్పుడు లాబొరెటరీలో అంతా చేదుమాత్రలే కనిపిస్తున్నాయి.

ఆఫీసులో మంచి వాతావరణమంతా పాడైపోయింది. ఇప్పుడు స్టాఫ్ రూమ్‌లో చాయ్ వచ్చిదంటే మునుపటి మాదిరిగా నవ్వుతూ తుళ్లుతూ జోకులు వేసుకుంటూ సరదాగా తాగే పరిస్థితి లేదు.

అంతా తలవంచుకుని మౌనంగా ఉండిపోతారు. ఒకరేమో పేపర్‌ను ముఖానికి అడ్డంగా పెట్టుకుంటారు. మరొకరు బ్రీఫ్‌కేసులో పెట్టుకున్న వస్తువు పోతుంది. ఆ వస్తువు దొరుకుతుందేమోనన్న ఆశతో అంతా మాటిమాటికి అటూఇటూ చూస్తారు. తర్వాత ఇక దొరకదని తెలిసి నిరాశకు లోనై ఆలోచనలో పడిపోతారు. ఇక్కడ ప్రతి వ్యక్తీ ఏదో ఒకటి కోల్పోయినట్టుగా కనిపిస్తుంటాడు.

అబ్బ! ఎండలు మాడ్చేస్తున్నాయి. గ్యాస్ లీకవుతున్న మాదిరిగా స్వేదం వస్తోంది. ఆక్సిజన్ ఆయిపోయింది. ఊపిరి అందడం లేదు. అశ్వని చేతుల్లో ఉన్న యాసిడ్ చుక్కలు అందరిపైనా ఒలికిపోతున్నాయి.

******

మళ్లీ మౌనం దాల్చడం కూడా దోషమే అవుతుంది. నిస్సార్ చాయ్ తాగి గొంతు శుద్ధి చేసుకుని వెంకటేష్‌తో మాట కదిపాడు.

"నిన్న లంచ్ టైమ్‌లో ఎక్కడికి వెళ్లిపోయావు. నేను మూడింటిదాకా నీ కోసం ఎదురుచూశా."

వెంకటేష్ అతని మాటలు విని కొంచెం కంగారు పడ్డాడు. వణుకుతున్న చేతులతో చాయ్ కప్పును మేజాబల్లపై పెట్టాడు. ఒక సిగరెట్టు వెలిగించి మంద్ర స్వరంతో చెప్పాడు.

"మాంసం తినొద్దని డాక్టర్ హెచ్చరించాడు. అందువల్ల ఇకనుంచీ నీతో కలిసి టిఫిన్ తినలేను."

"అలాగా" అంటూ నిస్సార్ తలొంచుకున్నాడు మరో తప్పు చేసినవాడిలా. నిస్సార్‌తో వెంకటేష్ మాట్లాడుతున్నంతసేపూ వెంకటేష్‌ను అశ్వని తదేకంగా చూస్తున్నాడు. లాబ్‌రెటరీలో పనిచేసే గెజిటెడ్ ఆఫీసర్ల స్టాఫ్‌రూమ్ ఇది. ఇక్కడ కూర్చున్న వారంతా ఎంతో పేరుప్రఖ్యాతులున్న జెనిసిస్ శాస్త్రవేత్తలు. ఈ

విశాల ప్రపంచంలో అమృతాన్నీ పంచగలరు, హాలాహలాన్నీ ఇవ్వగలరు. ప్రతిష్ఠాత్మక సెమినార్లలో పాల్గొనేందుకు ప్రపంచంలోని ఏ మారుమూల ప్రాంతానికైనా వెళ్లగలరు. ప్రపంచ పరిణామాలను వీరెంతో జాగ్రత్తగా గమనిస్తారు. వాటికి తగినవిధంగా భాష్యం చెపుతారు. వివేచనతో పరస్పర శ్రేయోదాయకమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై ప్రత్యేకంగా దృష్టిని సారిస్తారు. కాని ఇరవైమందిని పొట్టన పెట్టుకుని, పూర్తిగా బస్తీనే భస్మీపటలం చేసిన గత రాత్రినాటి మతకలహాల గురించి మాత్రం వీరు ప్రస్తావన చేయరు!

డాక్టర్ రెడ్డి పెద్ద మార్క్సిస్టుగా చెలామణీ అవుతుంటారు. ఆయన జాతీయ సమగ్రతా కమిటీకి అధ్యక్షుడూ, సహాయపునరావాస కమిటీకి కార్యదర్శిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం మతాన్ని ఆచరించడమే మనం చేసిన అతిపెద్ద నేరంగా రెడ్డి వ్యాఖ్యానిస్తుంటారు. మతపరమైన పండుగలను ఆయన ఎగతాళి చేస్తారు. మతావేశాన్ని ప్రజ్వరిల్లచేసే నినాదాలను విషం పూసిన ఆయుధాలుగా పేర్కొంటారు. కాని ఇప్పుడు ఆయన కూడా మౌనం దాల్చారు. ఒకసారి గూండాలు తమ ప్రాంతంపై దాడిచేసి అక్కడ ఉన్న వారికి తీవ్ర హెచ్చరిక చేశారని, రథయాత్రలో పాల్గొననివారు కఠిన శిక్ష ఎదుర్కొనవలసి వస్తుందని గుండాలు బెదిరించినట్టు చెప్పారు.



బహుశ కర్ఫ్యూ పెట్టే టైమ్ అవుతున్నట్టుంది. అందరూ హడావిడిగా బ్రీఫ్ కేసులు సర్దుకుని బయటపడుతున్నారు. టాయ్‌లెట్‌నుంచి వెలుపలకు వచ్చిన వెంకటేష్ నుదుటిపై సిందూర తిలకం దేదీవ్యమానంగా వెలిగిపోతోంది. వెంకటేష్ నిస్సార్‌కు చిన్ననాటి స్నేహితుడు. ఈ రోజుల్లో కూడా సిందూర తిలకం ఎందుకు పెట్టుకుంటున్నావని ఒకసారి నిస్సార్ అడిగాడు.

"నిజంగా శిక్షిస్తారా"?

"అవును. దెబ్బతిన్న ఇంటి నుంచి నా భార్య బయటకు రావడమే మానుకుంది. పిల్లలు ట్యూషన్‌కు వెళ్లడంలేదు. పింకిని నేనే స్వయంగా కాలేజికి తీసుకువెళుతున్నాను."

వెంటనే నిస్సార్ అందుకుని "అందువల్లనే కాబోలు ఈ దఫా దీపావళి పండుగకు నాకు విందు ఇవ్వడం మరిచిపోయినా మర్నాడు గుర్తు పెట్టుకుని మా ఇంటికి మిఠాయిలు పంపించావు" అని వెటకారంగా అన్నాడు.

"అది కాదు మిత్రమా" అంటూ రెడ్డి నిస్సార్ చేతుల్ని తన చేతిలో తీసుకుని ఆప్యాయంగా నొక్కాడు.

******

"ఆఫీసు టైమ్ అయ్యింది, ఇప్పుడు లేవండి". అంతా లేచి నిలబడ్డారు. నిస్సార్ మాత్రం కూర్చునే ఉన్నాడు. ఇప్పుడు పదిన్నర అయ్యింది. రెడ్డి మాటలు వినడానికి బహుశ ఎవరికీ ఇష్టం లేనట్టు ఉంది. వెంటనే అంతా ఫైళ్లలో తలదూర్చి పనిలో మునిగిపోయారు. సుగంధ పరిమళాలు వెదజల్లుతూ మందమారుతం వీచినట్టుగా పడుచుపిల్ల నిగార్ హాలులోకి రివ్వున వచ్చింది. అయినా ఎవరూ వంచిన తల ఎత్తలేదు. ముసిముసిగా నవ్వుతూ వయ్యారాలు వలికిస్తున్న నిగార్‌ది చూపులు తిప్పుకోలేని అందం. అందర్నీ అయస్కాంతంగా ఆకర్షించే నిగార్ కట్టుకున్న చీర వర్ణం మాత్రం లాబ్‌రొటరీ అంతా పరచుకుంది. కిటికీ బయటా, రోడ్లమీదా, ఆకాశంలో, అపార్ట్‌మెంట్లలో మూసిఉంచే కిటికీల లోపలా, ఇంట్లో పెళ్లాం ముఖం మీదా ఎక్కడ చూసినా నిగార్ కట్టిన చీర రంగే కనిపిస్తోంది. నిగార్ ఈ రోజు ఏ మాటకు నవ్విందో, ఎవరు చెప్పిన మాటలను పరిశీలనగా విందో, ఎవరి జోకులు విని ఎంజాయి చేసిందో, ఎవరి టిఫిన్ బాక్సులు తెరచి చూసిందో...అన్నీ అక్కడి వారికి ఎంతో ముఖ్యమైన విషయాలు. ఆమె పేరు తలుచుకుని అక్కడి వారంతా ఆనంద డోలికల్లో తేలియాడిపోతుంటారు. నిగార్‌తో మాట్లాడితే చాలు, కాలేజీ కుర్రాళ్లు అమ్మాయిలతో మాట్లాడినంతగా ఇదయిపోతారు.

నిగార్ లోపలకు వచ్చి నలుమూలల చూసింది. గంభీరమైన వాతావరణాన్ని చూసి ఒక్క క్షణం అవాక్కయ్యింది. మళ్లీ తన క్యాబిన్ తలుపుతెరుచుకుని లోపలకు వెళ్లిపోయింది.

నిస్సార్ చూశాడు. అశ్వని నిగార్‌ను వదిలి నిస్సార్‌ను చూడడం మొదలుపెట్టాడు. నిస్సార్ భయపడి రుమాలుతో చెమటను తుడుచుకొని ఫైలును చూడడం ప్రారంభించాడు.

ఈమధ్య ఎంతో తొందరగా పొద్దుగూకిపోతోంది. మాటిమాటికి కళ్లజోడు అద్దాలు తుడుచుకోవల్సి వస్తోంది. చత్వారం కళ్ల జోడు నెంబరు మారిందా? లేక పూర్తిగా ప్రపంచమే మారిపోయిందా?

బహుశ కర్ఫ్యూ పెట్టే టైమ్ అవుతున్నట్టుంది. అందరూ హడావిడిగా బ్రీఫ్‌కేసులు సర్దుకుని బయటపడుతున్నారు. టాయ్‌లెట్‌నుంచి వెలుపలకు వచ్చిన వెంకటేష్ నుదుటిపై సిందూర తిలకం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. వెంకటేష్ నిస్సార్‌కు చిన్ననాటి స్నేహితుడు. ఈ రోజుల్లో కూడా సిందూర తిలకం ఎందుకు పెట్టుకుంటున్నావని ఒకసారి నిస్సార్ అడిగాడు. తాను ఈ మధ్య రోజూ పొద్దునే గుడికి వెళుతున్నానని, రోజూ అనేకసార్లు మొహం కడుక్కోవలసిరావడంతో తిలకం చెరిగిపోతోందని అన్నాడు. కాని ఈ వేళ బయటకు వెళ్లే ముందే వెంకటేష్ తిలకం పెట్టుకున్నాడు. రోజూ ఆఫీసు పని ముగించుకున్న తర్వాత నిస్సార్ కారులోనే అతను బషీర్‌బాగ్‌లోని తనింటికి వెళుతుంటాడు.

"ఇక ఇప్పుడు వెళ్లిపోదామా"


ఫైళ్లను హడావిడిగా సర్దివేస్తూ నిస్సార్ వెంకటేష్‌తో అన్నాడు.

"లేదు. నువ్వు కూర్చో."

వెంకటేష్ అన్న మాటలు నిస్సార్‌కు ఈటెల్లా గుచ్చుకున్నాయి. తనను వెంకటేష్ రెండు చేతుల్తో గట్టిగా తోసివేసినట్టుగా ఫీలయ్యాడు.

## ఏక ముఖి రుద్రాక్ష మహిమలు- విశేషాలు

రుద్రాక్షల వల్ల కలిగే ఫలితం అన్ని లోకాల్లో ప్రసిద్ధమైంది. దాని మహిమ అంతటిది. దీనితో మంత్రజపం ఫలాన్నిస్తుంది- అని శివ పురాణంలో వుంది. రుద్రునికి ప్రియమైనది కాబట్టి "ఓం నమఃశివాయ" జపం చేయాలి. ఇది 108 రుద్రాక్షలతో సర్వోత్తమం, 100తో మంచిదని, 50తో మధ్యమమని చెప్పారు. వివిధ ముఖాల రుద్రాక్ష విశేషాలను చూద్దాం.



ఏకముఖి రుద్రాక్ష పరమాత్మ తత్వ ప్రకాశం గలది. దీనిని పరమాత్మ ప్రతీకగా చెప్తారు. ఇది ఎంతో శ్రేష్ఠమైంది. చాలా అరుదుగా దొరుకుతుంది. దొరికినవారు సౌభాగ్యవంతులు. దీనిని ధరించడం, పూజించడం, దర్శించడం వల్ల వ్యక్తి సమస్త రోగాల నుండి, సంకటాల నుండి విముక్తి చెందుతారు. ఇది ధరిస్తే పరమాత్మ శక్తి కలుగుతుంది. "దేశ బంధశ్చిత్తస్య ధారణా" ప్రాంయోం దం- ధరించినవారికి మానసిక సంఘటనలో మార్పు కలిగి తద్వారా ఆ వ్యక్తి మనస్సు సాంసారిక విషయాల్లో వికసిస్తుంది. దాని స్వాభావిక గతి పరతత్వంలో, దైవస్మరణలో వృద్ధిచెందుతుంది. "పరతత్వ ధారణాచ జాయతే తత్ ప్రకాశనం"- ఈవిధంగా దీనిని ఆత్మతత్వ అన్వేషకులు, సాధువులు ధరించాలి. శివ చిహ్నం, నాగచిహ్నం అస్పష్టంగా వున్నవి కూడా ఎంతో శక్తివంతమైనవి. దీనిని గృహస్థులు, సర్వులూ ధరించవచ్చు. ఏకముఖి ధారణచే కుండలినీ శక్తి అత్యంత చైతన్యవంతమై వ్యక్తి వర్చస్సు ప్రకాశవంతం అవుతుంది. అంతేగాక జన్మాంతర దోషాలు, వర్తమాన దోషాలు, జాతక దోషాలన్నీ నశిస్తాయి. మనదేహం చుట్టీ వుండే కాంతివలయ పరిధి మరింత విస్తృతమవుతుంది. భౌతికంగా సకలభోగభాగ్యాలు, వాక్సుద్ధి, ఉన్నతస్థానం, జన, ధన, సభావశీకరణ అభివృద్ధి చెందుతుంది. దీని ధారణతో చేసే మంత్ర జపాలు, అనుష్టానములు శీఘ్రసిద్ధిని కలిగిస్తాయి. ఏకముఖి ధారణ పంచ కోషములను, (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, జ్ఞానమయ, ఆనందమయ) శుద్ధి చేయును. ప్రాణశక్తి సంచలనాన్ని, నాడీమండల చైతన్యానికి ఇతోధికంగా తోడ్పడుతుంది. "సప్త జన్మకృతం పాపం ధారణేన వినశ్యతి" పూర్వజన్మల పాపాలు ధారణచే నశిస్తాయి. కామక్రియ వేళలందు ధరించకూడదు. ఆధ్యాత్మిక జీవనం, ప్రాచీన సంప్రదాయాల్లో భారతదేశంలో రుద్రాక్షలకు విశిష్ట స్థానంవుంది. ఒక ముఖంగల రుద్రాక్ష తెలుపు, ఎరుపు, నల్లని రంగుల్లో, మూడు వివిధరకాల పరిమాణంలో చిన్నవిగా లభిస్తాయి. దీన్ని ధరించడంతో మానవుడు ఇంద్రియాలను జయించి, దైవత్వం పొందుతాడని అర్థం. జ్ఞాన సముపార్జన కలుగుతుంది. బ్రహ్మహత్య పాపాల్ని పోగొడుతుంది. సకల సంపదలు ప్రాప్తిస్తాయి. నిత్యధారణ వల్ల అన్ని పాపాలు నశిస్తాయి. దీనిని ధరించేవారు పూజాకార్యక్రమాలు నిర్వర్తించడం, దానధర్మాలు చేయడం, అనాథలను ఆదరించడం, సద్బుద్ధితో వ్యవహరించడం ఎంతో ఆవశ్యకం. నిగ్రహంతో వుండేవారికి సత్ఫలితాలను అందించే వరప్రసాదిని. అనుచిత ప్రవర్తన వల్ల అకాల మృత్యుపాలయ్యారు. ఈ రుద్రాక్షకు అయస్కాంత క్షేత్రంతోపాటు, అప్పుడే పితికిన పాలలో వుంచిన అవి మూడురోజుల తర్వాత కూడా పాడవకుండా వుంటాయి. అంటే సూక్ష్మక్రిములను అడ్డుకొనే శక్తి వుందన్నమాట ఇవి అర్థచంద్రాకారంలో రామేశ్వరం అడవులలో- గుండ్రంగా హరిద్వార్, అస్సాం, నేపాల్‌ల్లో దొరుకుతాయి. బంగారంలేక వెండి తొడుగుతో చేసిన మాల సోమవారంనాడు "ఓం నమఃశివాయ" మంత్రంతో పూజాన్తలంలో గాని, మెడలోకాని ధరించవచ్చు.

- డా॥ఆమంచి బాలసుధాకరశాస్త్రి

**SRI MAHARISHI RUDRAKSHA & NAVARATHNA EMPORIUM**
No. : 13 Gayathri Towers,
Opp. Old Busstand,
Near Kesineni Tours & Travels
VIJAYAWADA-2
Phones : 0866-570199, 663335
*BRANCH OFFICE :*
6-3-354/10, Hindinagar,
Punjagutta, HYDERABAD.
Phone : 040-6636686, 6636696

"నా ఆరోగ్య పరిస్థితి బాగా లేదు. డాక్టర్ దగ్గరకు వెళ తాను" అన్నాడు వెంకటేష్.

ఫైలు ముడివేస్తున్న నిస్సార్ ఒక్కసారిగా స్థాణువయ్యాడు. తలవొంచుకుని వేజాబల్లపై కనబడని దుమ్మును శుభ్రం చేస్తున్నాడు. మొత్తానికి ఏదో అయ్యింది. అంతా నన్ను అనుమానిస్తున్నారు. వెంకటేష్ లాంటి ఆప్తమిత్రుడే ఒంటరివాడ్ని చేసి వెళ్లిపోయాడు. అలీగఢ్ మతకలహాలలో చిన్నాన్న హత్య వార్త విన్న వెంటనే మొత్తం కాలనీయే ఉలిక్కిపడింది. ఈ హత్యకు తామే కుట్ర పన్నినట్టుగా ఆఫీసులో వాళ్లంతా కూడా ఈ వార్త తెలిసి తీవ్రంగా భయకంపితులయ్యారు.

ఒక రోజు సాయంత్రం తమ లాన్‌లో ఆడుకుంటున్న రామన్, వీణాలను వారి ఆయా బలవంతంగా తీసుకుపోవడం నిస్సార్ కళ్లారా చూశాడు. మర్నాడు పొద్దున్నే మార్నింగ్ వాక్‌కు వెళ్లిన తనను చూసి డాక్టర్ నారాయణ్ కోడలు భయపడిపోయి అనుమానంగా చూడడం మొదలుపెట్టింది. ఎందుకో అర్థం కాలేదు.

******

నిస్సార్ తలెత్తి నలువైపులా చూశాడు. వెంకటేష్ వెళ్లిపోయిన తర్వాత లేచే ఓపిక లేక నిస్సత్తువతో అలాగే కూలబడి పోయాడు. ఆఫీసులో అందరూ వెళ్లిపోయారు. మెల్లిగా తలుపు తెరచుకుంది. అటెండర్ ఆనంద్ లోపలకు వచ్చాడు. ఒంటరిగా ఉండిపోయిన నిస్సార్‌ను పరిశీలనగా చూసిన ఆనంద్ తర్వాత బయటకు వెళ్లిపోయాడు. నిస్సార్‌కు తలతిరిగినంత పనయ్యింది. ఆనంద్ లోపలకు ఎందుకు వచ్చినట్టు? ఏం చూడ్డానికి వచ్చాడు? ఆఫీసులో ఏకాకిగా మిగిలిపోయిన నిస్సార్! ఒంటరివాడైన నిస్సార్ అహ్మద్!!

లోపల నుంచి తలుపును మూసివేయనా? బయటకు ఎలా వెళ్లేది? నన్ను గుర్తుపట్టడం ఎలా? బయటేమో ఈపాటికి కర్ఫ్యూ మొదలై ఉంటుంది. నిస్సార్ కారు స్టార్ట్ చేశాడు. దాంట్లో పెట్రోలు అయిపోయింది. రెండు రోజుల నుంచి పెట్రోలు పంపులు తెరవనే లేదు.


"ట్యాక్సీ, ట్యాక్సీ ఆపు అన్నా! ఆపు!! ఎలాగైనా నన్ను ఇంటివరకు తీసుకువెళ్లు. ఎంత డబ్బు కావాలంటే అంత ఇస్తాను"

"కుదరదు భాయ్ సాబ్. నేను ఇప్పుడు ఎవర్నీ ఇంటి దాకా తీసుకువెళ్లలేను" అంటూ టాక్సీవాలా తన బండి స్టార్ట్ చేసి దూసుకుపోయాడు.

తనకిప్పుడు ఇల్లు లేదు. కన్నీటిధారలను తుడుచుకుంటూ నిస్సార్ బస్సు కోసం క్యూలో నిలబడ్డాడు. కొంచెం ముందు బురఖా ధరించిన ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. నిస్సార్‌ను చూడగానే వారు భయపడ్డారు. పక్కనే ఉన్న ఒక మౌలానా వారి ఆందోళనను గమనించాడు. ఆయన కొంచెం ముందుకు వెళ్లి, అమ్మాయిలను అక్కడి నుంచి పక్కకు తప్పించాడు. ఏదైనా హాని జరిగితే తనకు జరుగుతుందన్న ధీమాతో మౌలానా ముందుకు వచ్చాడు. "నేను ఇక్కడ కూడా నేరస్తుల గుంపులో చేరిపోయానే"?!. నిస్సార్ తనలో తానే గొణుక్కున్నాడు. అప్పటికి ఇంకా బస్సు రాలేదు. సమీపాన ఎక్కడో మతకలహాలు చెలరేగాయి. తుపాకి కాల్పుల శబ్దాలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీస్తున్నారు. నిస్సార్ లాంటి నిస్సహాయులు తలదాచుకోడానికి ఎక్కడా చిన్న జాగా కూడా లేదు. అతను మృత్యువు కోసం ఎదురుచూస్తున్నాడు.

"ఈ కాల్పులు బ్రాహ్మణవాడిలో జరుగుతున్నాయి" పన్నెండేళ్ళ కుర్రాడు అన్నాడు.

"అలాగా?" నిస్సార్‌కు ఇది వినగానే ఎంతో ఆశ్చర్యం కలిగింది. అతను గత అనేక సంవత్సరాలపాటు తుపాకి కాల్పుల మోతల మధ్యన బతికిన మనిషి. అయితే ఇప్పటిదాకా హిందూ తుపాకి గుండుకూ, ముస్లిమ్‌ల తుపాకిగుండుకూ మధ్య తేడా తెలియకుండా గడిపాడు. అయ్యో, పాపం! ఇప్పటి పిల్లలు ఇంత చిన్న



వయసులోనే చేదు అనుభవాలను వంటబట్టించుకుని సుదీర్ఘ జీవితాన్ని గడుపుతున్నారో.

"పారిపో! పారిపో!! రోడ్డుపై కనిపిస్తే కాల్చిపారేస్తాం" చట్టాన్ని కాపాడాల్సినవ్యక్తి గట్టిగా అరుస్తున్నాడు.

"అయితే మరి ఇళ్లలోకి తుపాకి గుళ్లు దూసుకురావా?" నిస్సార్‌కు అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని అక్కడ ఉన్న సైనికుడిని అడగాలనుకున్నాడు. కాని అందరితో కలిసి అతను కూడా పరుగు తీశాడు. కొంత దూరంవెళ్లాక నిస్సార్‌కు అసలువిషయం అర్థమయ్యింది. తాను ఎవరితో కలిసి పరుగుపెడుతున్నాడో వారికి తనంటే ఎంతమాత్రం గిట్టదన్న విషయం తెలుసుకున్నాడు. తాను ఏ ప్రాంతానికి రాకూడదో నిస్సార్ సరిగ్గా అదే చోటుకు చేరుకున్నాడు.

"వెళ్లు, ఇక్కడి నుంచి వెళ్లిపో"

"ఎటు వైపు వెళ్లాలి? ఎక్కడికి వెళ్లాలి".

నిస్సార్ కనపడిన ప్రతి వ్యక్తినీ అడగడం మొదలుపెట్టాడు. తలదాచుకునేందుకు పరుగులు పెట్టేవారినీ, ఆకాశసౌధాల నుంచి కింద జరుగుతున్న గొడవను తమాషాగా చూసేవారినీ, లాఠీని ఝుళిపించే సిపాయిలనూ అదేపనిగా అడిగాడు.

******

మర్నాడు స్పృహలోకి వచ్చేసరికి ఆమీనా ఎవరితోనో ఫోనులో చెప్పడం వినిపించింది.

"నిన్న స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయారు. చాలా రోజుల నుంచి డిప్రెషన్, భయాందోళనలతో ఉన్నారు. అచ్చా! వెంకటేష్ భాయ్‌కి కూడా జబ్బు చేసిందా? ఆయనకు నా నమస్కారాలు చెప్పండి".

"వెంకటేష్‌కు ఏమయ్యింది?" భార్య మాటలు విన్న నిస్సార్ అదిరిపడి అడిగాడు.

"అతని ఆరోగ్యం బాగా దెబ్బతిందని వదిన చెపుతోంది. హైపర్‌టెన్షన్, బాగా నీరసంగా ఉందట" ఆమీనా టాబ్లెట్లు, ఒక గ్లాసుతో మంచినీళ్లు తీసుకొచ్చి నిస్సార్‌కు అందిస్తూ చెప్పింది.

వారంతర్వాత వెంకటేష్ అతన్ని చూసేందుకు వచ్చాడు. చాలా నిస్సత్తువుగా, పీక్కుపోయినట్టు కనిపించాడు.

"ఏమయ్యింది. ఆఫీసుకు కూడా రావడం లేదు. నీ గురించి అంతా ఆందోళన పడుతున్నారు" అతను సోఫాలో కూర్చొని రొప్పుతూ అడిగాడు.

"ముందు నీ పరిస్థితి ఏమిటో చెప్పు, చాలా నీరసంగా కనిపిస్తున్నావు." నిస్సార్ అతన్ని తేరిపార చూసి ప్రశ్నించాడు.

వెంకటేశ్ తలొంచుకుని కూర్చొన్నాడు. సిగరెట్ తీసి వెలిగిస్తుండగా అతని చేతులు వణుకుతున్నాయి. అటూ ఇటూ చూశాడు. పీల గొంతుతో అతను చెప్పడం మొదలుపెట్టాడు.

"మిత్రమా, నాకేమయ్యిందో నాకే తెలియదు. ప్రతి క్షణం భయాందోళన కలుగుతోంది. నువ్వు వింటే నవ్వి పోతావుగాని, నిన్ను చూసినా భయం వేస్తోంది."

"ఏమిటి,నన్నుచూస్తే నీకు భయం వేస్తోందా?" ఇప్పుడు నిస్సార్‌కూడా తప్పుచేసినవాడిలా తలొంచుకున్నాడు.

"నేనొక నేరస్తుడు అయినట్టుగా, అంతా నన్ను అనుమానిస్తున్నట్టుగా అనిపిస్తోంది."

నిస్సార్ వంచిన తల ఎత్తలేదు. వెంకటేష్ చేతుల్లో ఉండిపోయిన సిగరెట్ ఆరి బూడిదయ్యింది. చాలా సేపైన తర్వాత నిస్సార్ లేచి టీపాయ్‌పై ఉన్న మందుల ప్యాకెట్ తీసుకుని వెంకటేష్ వైపు అడుగులువేశాడు.

"డాక్టర్ సింగ్ నీకు ఇదే మందు ఇచ్చాడా?"

"అవును,ఇదేమందు.. నీకుకూడా ఇచ్చాడా ఏమిటి?"

ఇప్పుడు ఇద్దరూ తలవొంచుకున్నారు.

